వెల్దుర్తిలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్సై నవత, ఉపాధ్యాయులు, విద్యార్థులు

రామాయంపేట: ప్రతిభను చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీఐ

పెద్దశంకరంపేట: డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అల్లాదుర్గం సీఐ రేణుక

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ ర్యాలీలు, మానవహారాలు
- హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

తూప్రాన్: డ్రగ్స్ కంట్రోల్ డే సందర్భంగా ర్యాలీ అనంతరం ప్రసంగిస్తున్న ఆర్డీవో జయచంద్రారెడ్డి

మనోహరాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వెల్దుర్తి, జూన్ 26. మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం కావడమే కాకుండా ప్రాణాలకు ప్రమాదమని వెల్దుర్తి ఎస్సై నవత అన్నారు. బుధవారం వెల్దుర్తిలో మత్తు పదార్థాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీని ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్, వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలతో తీవ్ర అనర్థాలు జరుగుతాయని, ముఖ్యంగా యువత చెడుదారి పట్టడానికి డ్రగ్స్ ముఖ్యకారణం అన్నారు.

డ్రగ్స్‌కు బానిసలు కావద్దు

రామాయంపేట, జూన్ 26: విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా మంచి సమాజాన్ని ఏర్పాటు చేయాలని రామాయంపేట సీఐ వెంకటరాజాగౌడ్, ఎక్సైజ్ సీఐ రాణి పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రతిభను చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజానికి వారధులు విద్యార్థులేనని, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో రామాయంపేట ఎసై రంజిత్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, అధ్యాపకులు ఉన్నారు.

డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

పెద్దశంకరంపేట, జూన్ 26: మాదకద్రవ్యాల అక్రమ రవాణా, డ్రగ్స్ వాడకంపై కలిగే దుష్ప్రరిమాణాలపై అల్లాదుర్గం సీఐ రేణుక విద్యార్థులకు అవగాహన కల్పించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి విద్యార్థినీ, విద్యార్థులు ర్యాలీగా వచ్చి స్థానిక గాంధీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. డ్రగ్స్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, ప్రిన్సిపాల్ అవనీష్‌రెడ్డి, తదితరులున్నారు.

మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై పోరాటం

తూప్రాన్, జూన్ 26: మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో విద్యార్థులు క్రియాశీల భాగస్వాములవ్వాలని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలని తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, ఆర్డీవో జయచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం డ్రగ్ కంట్రోల్ డే సందర్భంగా తూప్రాన్ పట్టణంలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖాధికారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ జ్యోతీకృష్ణ, వైస్‌చైర్మన్ శ్రీనివాస్, తహసీల్దార్ విజయలక్ష్మి, కమిషనర్ మోహన్, ఎస్ఐ శివానందం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

మనోహరాబాద్, జూన్ 26: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని మనోహరాబాద్ మండల వైద్యాధికారి వికాస్ తెలిపారు. అంతర్జాతీయ డ్రగ్స్ నియంత్రణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలను దగ్గరకు రానీయొద్దు

నర్సాపూర్,జూన్ 26: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై పుష్పరాజ్ పిలుపునిచ్చారు. నర్సాపూర్ పట్టణంలో సీఐ జాన్‌రెడ్డి పర్యవేక్షణలో అంతర్జాతీయ డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఎస్సై పుష్పరాజ్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మారకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

కౌడిపల్లి, జూన్26: కౌడిపల్లిలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నియంత్రణ దినోత్సవం సందర్భంగా ఎస్ఐ రంజిత్‌రెడ్డి పాఠశాల, కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు.

డ్రగ్స్ నివారణపై ర్యాలీ

శివ్వంపేట, జూన్ 26: యాంటి డ్రగ్స్ డే సందర్భంగా శివ్వంపేటలో ఎస్సై మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణపై ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. మండలంలో ఎక్కడైనా డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలిపాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కావొద్దు

చేగుంట, జూన్ 26:మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం అయ్యే అవకాశం ఉందని, మాదక ద్రవ్యాలకు, చెడు అలవాట్లకు బానిసలు కావొద్దని చేగుంట ఎస్ఐ బాల్‌రాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రసాద్‌నాయడు పేర్కొన్నారు. చేగుంటలో పాఠశాల, కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాలతో కలిగే అనార్థాలను వివరించి, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐ బాల్‌రాజు, ఏఎస్ఐ రవీందర్, నోడల్ ఆఫీసర్ నీరజ, ప్రిన్సిపాల్ హరిప్రసాద్‌నాయకుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ ప్రమోద్‌కుమార్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, రావుల వెంకటేశ్, సుధాకర్‌రెడ్డి, మనోహర్‌రావు, సురేందర్, రేఖ, శారద, రమ, పులి రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై పుష్పరాజ్

కౌడిపల్లి: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రంజిత్‌రెడ్డి

చేగుంటలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, అధికారులు

మత్తు పదార్థాల నివారణపై ర్యాలీ నిర్వహిస్తున్న శివ్వంపేట పోలీసులు

నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి


వెల్దుర్తి కస్తూర్బా పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

వెల్దుర్తి, జూన్ 26. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఎంపీపీ స్వరూపానరేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం వెల్దుర్తిలోని ప్రభుత్వ దవాఖాన, కస్తూర్బాపాఠశాల, బీసీ హాస్టల్, మానేపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలను వైస్ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఇన్‌చార్జి ఎంపీడీవో విఘ్నేశ్వర్, నాయకులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సౌజన్య, సిబ్బందితో మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చే వారికి మెరుగైన సేవలు అందించాలని, విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. కస్తూర్బా పాఠశాలలో పప్పు, గుడ్డు కూరలు పలుచగా ఉండడం, రుచిగా లేకపోవడంతో ఎస్‌వో ఫాతిమాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పప్పు, కూరలు కూడా పలుచగా సాంబారు లాగా ఉండడం ఏంటని, నామమాత్రంగా కాకుండా నాణ్యతగా, రుచిగా, పరిశుభ్రంగా వంటలు సిద్ధం చేయాలని, మరోసారి జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు మెనూ కంటే తక్కువ పరిమాణంలో స్నాక్స్ ఇవ్వడంపై వార్డెన్ శ్రీనివాస్‌ను అడగగా నెలల నుంచి బిల్లులు రావడం లేదని, స్వయంగా డబ్బులు పెట్టి సరుకులు తెస్తున్నామని ఎంపీపీ దృష్టికి తెచ్చారు. మానేపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు బ్లాక్‌బెల్టులు సాధించడంపై హర్షం వ్యక్తం చేసిన ఎంపీపీ, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను అభినందించారు. ఎంపీపీ వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శేఖాగౌడ్, మల్లేశం, నర్సింహారెడ్డి ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


తూప్రాన్: 10వ వార్డులో డంప్ యార్డ్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతీకృష్ణ, స్థానిక కౌన్సిలర్ రవీందర్ రెడ్డి

తూప్రాన్, జూన్ 26: తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతీకృష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌లు, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో డంప్ యార్డ్ నిర్మాణం కోసం భూమి పూజ, 12వ వార్డు మహంకాళీ వీధిలో నూతనంగా వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ అవసరాల నిమిత్తం కార్యాలయంపైన ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాంటేషన్‌కు స్థల పరిశీలన

పెద్దశంకరంపేట, జూన్ 26: వన మహోత్సవంలో భాగంగా త్వరలో చేపట్టనున్న మెగా ప్లాంటేషన్‌కు పెద్దశంకరంపేటలో స్థలాన్ని జిల్లా ప్లాంటేషన్ సూపర్‌వైజర్ శరత్, ఎంపీడీవో రఫీకున్నీసా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో వనమహోత్సవం చేపట్టేందుకు పనులు చురుకుగా సాగుతున్నాయని, వర్షాలు కురువగానే మొక్కలు నాటుతామని తెలిపారు.

నేడు స్పాట్ అడ్మిషన్లు

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 26: మెదక్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సర ప్రవేశాలకు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థినులకు గురువారం స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వాసంతి పిళ్లై బుధవారం ప్రకటనలో తెలిపారు. బీఏ (ఆర్ట్స్), బీకాం, బీఎస్సీ(లైఫ్ సైన్స్), (ఫీజికల్‌సైన్స్)లలో సీట్లు ఉన్నట్లు తెలిపారు. విద్యార్థినులు ఒరిజినల్ సర్టిఫికెట్ల తోపాటు రెండు సెట్ల జీరాక్స్ ప్రతులు తీసుకుని రావాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు 7901097706 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వెల్దుర్తి, జూన్ 26: వెల్దుర్తి శివారు హల్దీవాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవత బుధవారం ప్రకటనలో తెలిపారు. అనుమతులు లేకుండా హల్దీవాగు నుంచి రాత్రివేళల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారంతో దాడులు చేశామన్నారు. నెల్లూర్ పంచాయతీ పెద్దాపూర్‌కు చెందిన నరేందర్ ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి

నిజాంపేట, జూన్ 26: అధిక దిగుబడులు లక్ష్యంగా పొలాలకు వినియోగిస్తున్న రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని రామాయంపేట ఏడీఏ వసంతసుగుణ రైతులకు సూచించారు. బుధవారం కల్వకుంటలో రైతుల పంట పొలాలను సందర్శించి పచ్చిరొట్ట సాగును పరిశీలించారు. పచ్చిరొట్ట పంటలను భూమిలో కలియదున్నడం వల్ల పోషకాలు పెరిగి పంట దిగుబడి అధికంగా వస్తుందని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో వివిధ పంటల యాజమాన్య పద్ధతులపై రైతులతో చర్చించారు.కార్యక్రమంలో ఏఈవో శ్రీలత,రైతులు ఉన్నారు.

సాందీపని విద్యార్థులకు అన్నప్రాసన

పాఠశాలకు చెక్కు అందిస్తున్న సరాఫ్ శిల్ప, అన్నప్రాసన చేస్తున్న యాదగిరి కుటుంబం

రామాయంపేట, జూన్ 26: రామాయంపేటలోని సాందీపని వేద గురుకుల పాఠశాలలో అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం పాఠశాలకు ఏఎంసీ మాజీ చైర్మన్ యాదగిరి కూతురు శిల్ప(యూఎస్) విద్యార్థులకు ఒకరోజు పాటు భోజనానికి అందజేశారు. వేద పాఠశాల విద్యార్థులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల కోసం తనవంతు సహకారం ఉంటుందన్నారు. మంచి విద్యను అందిస్తున్న వేద గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పుష్పలత, స్వరాజ్, ప్రవీణ్ ఉన్నారు.

పాడైపోయిన ఆహార పదార్థాలు అమ్మినా పట్టించుకోరా?

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 26: పట్టణంలో ఇటీవల స్వీట్ హౌస్, హాట్ చిప్స్, సూపర్ మార్కెట్లలో పాడైపోయిన పండ్లు విక్రయిస్తుండడంతో వినియోగదారులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు తనిఖీలు నిర్వహించి పాడైపోయిన వాటిని స్వాధీనం చేసుకుని జరిమానాలు విధిస్తున్నారు. కానీ కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఫుడ్ సెఫ్టీ అధికారులు కూడా తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. బుధవారం మోర్ సూపర్ మార్కెట్‌లో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. పాడైపోయిన ఆపిల్ పండ్లను గుర్తించి రూ.5 వేల జరిమానా విధించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ నోటీసులు జారీ చేశారు. పట్టణంలో పాడైపోయిన ఆహార పదార్థాలు అమ్మినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. టిఫిన్ సెంటర్లు, హోటళ్లలో సైతం తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

శిఖం భూమి కబ్జా చేస్తే చర్యలు


మన్నెవారి జలాల్‌పూర్‌లో గ్రామసభ నిర్వహిస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు

వెల్దుర్తి, జూన్ 26. చెరువు, కుంట శిఖం భూములను కబ్జా చేస్తే చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ డీఈఈ రాజేందర్, ఆర్ఐ జయభరత్‌రెడ్డి హెచ్చరించారు. వెల్దుర్తి మండలంలోని మన్నెవారి జలాల్‌పూర్ గ్రామ పరిధిలోని పలు చెరువు, కుంటల శిఖం భూములను పలువురు కబ్జాలకు పాల్పడుతూ మట్టిపోయడం, దున్నకాలు చేపడతుండడంతో బుధవారం గ్రామంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఈ, ఆర్ఐ మాట్లాడుతూ పట్టా భూముల వరకు మాత్రమే రైతులు పంటలు సాగు చేసుకోవాలన్నారు. అలా కాకుండా చెరువు, కుంట శిఖం భూములను కబ్జా చేసి అక్రమంగా దున్నినా, పంటలు వేసినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం జలాల్‌పూర్ గ్రామంలోని చెరువు, శిఖం భూముల్లో సర్వేలు నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సదస్సులో ఇరిగేషన్ ఏఈ కవిత, సర్వేయర్ యాదగిరిగౌడ్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామచంద్రాచారిని సన్మానిస్తున్న పీజీ హెచ్ఎంలు, విద్యార్థులు

సేవలే గుర్తింపునిస్తాయి

పెద్దశంకరంపేట, జూన్ 26: ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని మండల నోడల్ ఆఫీసర్ వెంకటేశం అన్నారు. బుధవారం మండలంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆసూరి రామచంద్రాచారి ఉద్యోగ విరమణ సన్మానానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ సహజమేనని విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసినప్పుడే జీవితానికి సార్థకత ఏర్పడుతుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఉద్యోగులకు చిరకాలం గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీజీ హెచ్ఎంలు రాజేశ్వర్‌రావు, సుభాశ్, వేణుశంకర్, సంఘాల నాయకులు నందయ్యగారి శ్రీనివాస్, మారుతిసాగర్, గోపి, ప్రసన్న ఉన్నారు.

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

రామాయంపేట, జూన్ 26: రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలోని చింతగింజల పరిశ్రమను జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ తార్యనాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో కొన్ని రోజులుగా చింతగింజలతో ఆయిల్ తయారు చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఆయిల్‌ను పరిశీలించి హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపిస్తామని చెప్పారు. శాంపిల్స్ వచ్చిన తర్వాత పరిశ్రమపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆలయాల్లో చతుర్దశి వేడుకలు

రామాయంపేట, జూన్ 26: పట్టణంలోని ఆలయాల్లో సంకష్టహర చతుర్దశి వేడుకలు ఘనంగా జరిగాయి. అయ్యప్ప ఆలయం, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఉత్సవాలను ఆలయ కమిటీ నిర్వాహకులు మహిళా భక్తులు ఘనంగా నిర్వహించారు. వేంకటేశ్వరాలయంలో పూజారి నల్లందిహాల్ వెంకటరమణాచార్యులు స్వామివారిని అలంకరించి యజ్ఞహోమాలు నిర్వహించారు. అయ్యప్ప ఆలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి భక్తులతో పూజాకార్యక్రమాలు చేపట్టారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అర్ధరాత్రి వరకు ఆలయాల్లో సందడి నెలకొంది.

కాళేశ్వరం కాలువ సర్వేను అడ్డుకున్న రైతులు

చిన్నచింతకుంట గ్రామ శివారులో ధర్నా చేస్తున్న రైతులు

నర్సాపూర్, జూన్ 26: కొండపోచమ్మ సాగర్ నుంచి సంగారెడ్డి వరకు నిర్మిస్తున్న కాళేశ్వరం కాలువ నిర్మాణం కోసం సర్వేకు వచ్చిన అధికారులకు రైతుల నుంచి నిరసన సెగ తగిలింది.మండలంలోని చిన్నచింతకుంట గ్రామ శివారులోని పంట పొలాల నుంచి వెళ్తున్న కాలేశ్వరం కాలువ నిర్మాణ పనుల నిమిత్తం అధికారులు సర్వే చేయడానికి బుధవారం గ్రామానికెళ్లి సర్వే పనులు ప్రారంభించగా రైతులు అడ్డుకొని సర్వే పనులను నిలిపివేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాళేశ్వరం కాలువ కోసం చిన్నచింతకుంట గ్రామంలో రైతులకు సంబంధించి 49.5 ఎకరాల భూమి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ నిర్మాణాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయాక కొండపోచమ్మ సాగర్ ద్వారా వచ్చే నీళ్లు ఏం చేసుకోవాలని ఆక్రోశం వ్యక్తం చేశారు. కాలువ నిర్మాణాన్ని రద్దు చేయాలని గతంలో కలెక్టర్, ఆర్డీవోకు విన్నవించుకున్నామమన్నారు. ఆర్ఆర్ఆర్ పరిధిలోని ప్రాంతాలు సెమీ అర్బన్‌గా తీర్చిదిద్దుతామని ప్రస్తుత సీఎం అనడంతో మేము ఆ మాటకు కట్టుబడి సాగునీటి కాలువను వ్యతిరేకిస్తూ ధర్నాలు చేస్తున్నామని వెల్లడించారు. సెమి అర్బన్ ముద్దు కొండపోచమ్మ వద్దు అనే నినాధంతో రైతులం పోరాటం, ధర్నాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలి

నర్సాపూర్, జూన్ 26: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయుడు విటల్ పేర్కొన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఉద్యోగోన్నతి బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులకు, నూతనంగా పాఠశాలకు ఉద్యోగోన్నతి బదిలీలపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగత సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులను ప్రయోజకులుగా చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సునీత, పూర్ణచందర్, రాజయ్య, నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు బాలకిషన్, శ్రీకాంత్‌గౌడ్, హేమలత, ఇందిరా, ఉపాధ్యాయ బృందం సామ్యానాయక్, వీరేశం, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్‌రాజు, సుచరిత, లక్ష్మీ, సునీత, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాఠశాల యాజమాన్యం

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 26: మెదక్‌లోని చైతన్య భారతి పాఠశాలపై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని పాఠశాల కరస్పాండెంట్ జుబేర్ అహ్మద్, ప్రిన్సిపాల్ శ్రావణ్, నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాఠశాల పేరు ప్రతిష్టలను దెబ్బతీసే విధంగా కుట్రపూరితంగా రెండు రోజులుగా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు వైరల్ అవుతున్నాయని, దీనిని ఎవరూ నమ్మొద్దని తెలిపారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అసత్య ప్రచారాలను నమ్మరాదన్నారు. అసత్య ప్రచారాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్‌లకు ఫిర్యాదు చేశామని చెప్పారు.

వృద్ధులకు అన్నదానం చేస్తున్న లక్ష్మీప్రియ

వృద్ధాశ్రమంలో అన్నదానం

నర్సాపూర్, జూన్ 26: నర్సాపూర్ పట్టణంలోని విజన్ ఓల్డేజ్ హోమ్‌లో బుధవారం సంగారెడ్డి డీఆర్డీవో కార్యాలయ సిబ్బంది లక్ష్మీప్రియ పుట్టిన రోజును పురస్కరించుకొని వృద్ధులకు అన్నదానం చేసి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధుల సమక్షంలో కేక్ కట్‌చేసి పుట్టిన రోజును జరుపుకున్నారు. కార్యక్రమంలో హోమ్ నిర్వాహకులు అభర్ణాసుధాకర్ రెడ్డి, సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.

కారు బోల్తా: ముగ్గురికి గాయాలు

రామాయంపేట, జూన్ 26: అదుపుతప్పి కారు బోల్తా పడిన ఘటన రామాయంపేట జాతీయ రహదారి కోమటిపల్లి శివారులో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం హైదరాబాద్ నుంచి ఆర్మూర్ వెళ్తున్న కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని కారులో నుంచి క్షతగాత్రులను 108లో రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు.

ఏడుపాయల్లో మహిళ మృతదేహం

కొల్చారం, జూన్ 26: పోతంశెట్టిపల్లి శివారులోని ఏడుపాయల దేవస్థానం ప్రాంగణంలోని నీటిమడుగులో బుధవారం మహిళా మృతదేహం లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం యాదాద్రి జిల్లా మాసాయిపేట్ మండలం, యశోజి పేట గ్రామానికి చెందిన పండుగుల రవి(28) తండ్రి యాదగిరి కూలీ పని కోసం వచ్చి తన భార్య, తల్లి ఆండాలుతో కలిసి పోతంశెట్టిపల్లి వడ్డెరకాలనీలో ఉంటున్నాడు. ఈ నెల 22న తల్లి ఆండాలు హైదరాబాద్‌లో పనిచేసుకుందామని తెలుపగా రవి ఇక్కడే కొన్నాళ్లు ఉందాం, తర్వాత వెళ్దామన్నాడు. దీంతో తల్లి గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిప